
# నవభూమి

## జిల్లా అనుబంధం

06 ఏప్రిల్,2025 ఆదివారం పేజీలు:9

www.epaper.navabhoomi.in

# ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించిన ఎమ్మెల్యేలు





**భద్రాచలం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రాచుర్యంలోకి తేవడానికి ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని భద్రాచలం, పినపాక ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను వారు సందర్శించి మ్యూజియంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ చిత్రాలను కళాఖండాలను, పాతకాలపు మట్టి ఇండ్లు, చిన్నారులకు నిర్మాణం చేపట్టిన ఆట స్థలము బోటింగ్ పాయింట్, బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్ స్థలాలను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దట్టమైన అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసి గిరిజనుల జీవన విధానాలు, సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వారు పూజించే దేవతామూర్తులు సహజత్వాన్ని ఉట్టిపడేలా ఉన్నాయని, మ్యూజియంలోని పాతకాలపు కళాఖండాలను, గిరిజనులు ఉపయోగించే పనిముట్లను చూస్తే మా చిన్ననాటి స్మృతులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. నేటితరం యువతీ యువకులకు గిరిజన జీవన విధానాలను ఆచార వ్యవహారాలను తెలియజేసే విధంగా మ్యూజియం ఏర్పాటు చేయడం నిజంగా గిరిజన సంస్కృతి అంతరించిపోకుండా సజీవంగా ఉంటుందని, ఇంతటి మహత్తరమైన మ్యూజియం ఏర్పాటుకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో బాధ్యతగా మ్యూజియమును సర్వ సుందరంగా తయారు చేసినందున వారందరికీ అభినందిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రాజెక్టు అధికారి శాసనసభ్యులు ఇద్దరిని మ్యూజియంలోపల కళాఖండాలను పెయింటింగ్ చిత్రాలను మట్టి ఇళ్లను చూపించి వాటికి సంబంధించిన చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు



# ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

❑ పాల్గొన్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

**భద్రాచలం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆలు పెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ 5 ఏప్రిల్ 1908వ సంవత్సరంలో బీహార్ లోని వెనుకబడిన కులంలో పేద కుటుంబంలో జన్మించారు. పేరొందిన స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త, బీహార్ లోని వెనుకబడిన కులంలో పుట్టిన బాపూజీగా ఆయన ప్రసిద్ధి చెందారు. భారత పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమై ఆల్ ఇండియా డిప్రెషన్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర



పోషించడానికి వెనకాడేదే లేదని పట్టుబట్టారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు. తరువాత గ్రామీణ, కార్మిక ఉద్యమాన్ని నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి వారిలో ఉద్యమ స్ఫూర్తిని నింపారు. అటువంటి మహనీయుని మననం చేసుకొని మనమందరం మంచిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ ర్ చంద్రశేఖర్, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ ఉదయభాస్కర్, హెచ్ ఎన్ టి సి ఉదయ్ కుమార్,మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ,మరియు వివిద విబాగలకు చెందిన పర్యవెక్షకులు,సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీకి వరుస ఎదురుదెబ్బలు

❑ఎస్పీ రోహిత్ రాజ్ ఆపరేషన్ చేయూత సక్సెస్


**కొత్తగూడెం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో వరస ఎన్ కౌంటర్ లు, మరో వైపు లొంగుబాటులతో మావోయిస్టు లు లకు కోలుకోలేని దెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టులకు కంచుకోట ఛత్తీస్గడ్ రాష్ట్రంలో కేంద్ర బలగాలు పై చేయి సాధిస్తున్నాయి. అమిత్ షా మార్చు 2026 నాటికి డెడ్ లైన్ కు అనుగుణంగానే కేంద్ర బలగాలు ముందుకు దూసుకెళుతున్నాయి. ఒకవైపు మావోయిస్టుల్లో రిక్రూట్మెంట్ లేకపోవడం, కేంద్ర బలగాల ఎన్ కౌంటర్ లతో మావోయిస్టులు తమ క్యాడర్ ను కోల్పోతుంది. మరోవైపు మావోయిస్టులను అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. వీటన్నింటి వల్ల మావోయిస్టులు శాంతి చర్చల కు సిద్ధం అయ్యారు. శాంతియుత వాతావరణం కల్పిస్తే చర్చలకు సిద్ధమని ప్రకటన విడుదల చేశారు. కేంద్రం డెడ్ లైన్ అనుగుణంగా ముందుకు వెళ్తుందా లేదా శాంతి చర్చలకు సిద్ధం అవుతుందా చూడాలి. ఇవన్నీ నడుస్తున్నా గాని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా శనివారం చత్తీస్గఢ్లోని దంతేవాడ మహాధంతేశ్వరి ఆలయాన్ని సందర్శించారు. అక్కడ బలగాలతో సమావేశం అయ్యారు.

**నాలుగు నెలలో 224 మంది లొంగుబాటు:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల విశేష కృషి వల్ల జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ చేయూత, ఇతర పునరావాస కార్యక్రమాల ఫలితంగా ఛత్తీస్ గడ్ కు చెందిన మావోయిస్టులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చి లొంగిపోతున్నారు. తాజాగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో చత్తీస్గడ్, బీజాపూర్, సుకుమా జిల్లాలకు చెందిన 86 మంది మావోలు మల్టీ జోన్- 1 ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఎదుట శనివారం లొంగిపోయారు. వీరిలో 20 మంది మహిళా మావోయిస్టులున్నారు. రెండు నెలల్లో భద్రాద్రి జిల్లా పోలీసుల ఎదుట 150 మంది లొంగిపోగా, ఈ సంవత్సర కాలంలో మొత్తం 224 మంది లొంగుబాటు బాట పట్టారు.




# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** జిల్లా ప్రజలకు కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రజల జీవితాలు శు కమయం కావాలని ఆకాంక్షించారు. సీతారాముల కళ్యాణ మహెూత్సవానికి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా భద్రాచలం వెళ్లి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్, పొలిసు, ఇతర ప్రభుత్వ శాఖలు తగిన ఏర్పాట్లు చేయాలనీ, రహదారుల వెంట గట్టి బందోబస్తుతోపాటు వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన సెంటర్లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించానని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో జరిగే ఉత్సవ ప్రాంతాల్లో పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సంబంధిత శాఖలు ఆదేశించానని అందుకు సంబందించిన ఏర్పాట్లు జరిగాయని కూనంనేని తెలిపారు

## బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి





**ఖమ్మం, క్రైం, నవభూమి, ఏప్రిల్ 5:** భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, ఆధునిక భారత దేశ నిర్మాణంలో అయన స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. సమసమాజ స్థాపన కోసం బాబూ జగ్జీవన్ రామ్ జీవితాంతం సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఐలు స్వామి, రమేష్, ఆర్ఐ కామరాజు, సెక్షన్ సూపరిండెటెట్ జానకి రామ్, ఐటి కోర్ టీమ్ ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం




**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 5:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు గుంటూరు జిల్లా దొండపాడు గ్రామానికి చెందిన మద్దిరాల వెంకయ్య సుబ్బమ్మ, మద్దిరాల శ్రీనివాస్ విజయలక్ష్మి దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తు న్నట్లు సేవాసమితి కార్యదర్శి నారాయణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్, ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్,కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ,మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,గొల్లపూడి వెంకటేశ్వరరావు,చొప్పవరపు శ్రీనివాసరావు కాకుమాను లీలాకృష్ణ, సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే , కార్పొరేటర్

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మల్కాజిగిరి చింతల బస్తీ లో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ బిజెపి నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థి సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల పునాది

- పిల్లల్ని సరైన దిశలో ప్రోత్సహించండి
- బెటాలియన్ కమాండెంట్ పెద్దబాబు
- విశ్వశాంతిలో 110 మందికి చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రదానం



**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 5 :** విద్యార్థి దశలో చదువుతోపాటు విభిన్న రంగాలలో రాణించడానికి పాఠశాల పునాదిగా పనిచేస్తుందని గంగారం 15వ బెటాలియన్ దళాధిపతి పెద్దబాబు అన్నారు. విశ్వశాంతి విద్యాలయంలో 110 విజ్ఞాన శాస్త్ర అంశాలను ప్రధానంగా తీసుకుని 110 మంది విద్యార్థులు డూ సంథింగ్ గ్రేట్ పేరిట ప్రదర్శించిన అంశాలు చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్



సంస్థ గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా సంస్థ నుండి వచ్చిన ప్రతిభ గుర్తింపు పత్రాలను శనివారం కమాండెంట్ పెద్ద బాబు, అసిస్టెంట్ కమాండెంట్ రంగారెడ్డి లచే 110 మంది విద్యార్థులకు అందచేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కమాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతా యన్నారు. ఇక్కడ చదువుతోపాటు వేమన శతకం, భగవద్గీత , చేతిరాత, ప్రముఖ దినాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. సహాయ దళాధిపతి రంగారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యక్ష దైవాలన్నారు. పిల్లల ముందు గురువులను కించపరచడం మానుకోవాలని తల్లిదండ్రుల కు సూచించారు. ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు కలిసి విద్యార్థులను సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది 62 మంది విద్యార్థులతో సైంటిఫిక్ ఫ్యాక్ట్స్ ఎక్స్పరిమెంట్స్ అనే అంశంపై తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించటం జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో ఈ ఏడాది ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కొరకు కృషి జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాయిబాబా,పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కేటీపీఎస్ ఆరో దశ నిర్మాణ

# కార్మికులను ఆర్టీజన్‌లుగా విధుల్లోకి తీసుకోవాలి

- బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవ, కిలారు డిమాండ్



**పాల్వంచ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** కేటీపీఎస్ అరవ దశ నిర్మాణ కార్మికులను ఆర్టిజన్ లుగా కేటీపీఎస్ సంస్థ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు, కిలారు నాగేశ్వరావు డిమాండ్ చేశారు. గత పదకొండు రోజులుగా నిర్మాణ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని శనివారం వారు సందర్శించి, కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా కార్మికుల నుద్దేశించి వారు మాట్లాడుతూ అరవ దశ నిర్మాణ కార్మికులు చేస్తున్న ఆందోళనలో బిఆర్ఎస్ పార్టీ పాల్గొంటుందని, కేటీపీఎస్ సంస్థతో వనమా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. కేటీపీఎస్ కార్మికుల సంక్షేమం కోసం గతంలో ఎన్నో ఉద్యమాలు ఆందోళనలు చేశామన్నారు.

కేటీపీఎస్ 6వ దశ, 7వ దశ నిర్మాణానికి వనమా కృషి మరువలేనిదన్నారు. 2012-2013 లో కేటీపీఎస్ నిర్మాణ కార్మికుల కోసం నాలుగు రోజులు కేటీపీఎస్ 6వ దశ ముందు వనమా రాఘువ ఆమరణ నిరాహార దీక్ష చేయటం జరిగిందన్నారు. ఆ నాడు తన నిరాహార దీక్షకు కేటీపీఎస్ లోని యూనియన్ లకు, అతీతంగా మద్దతు ఇవ్వడం కేటీపీఎస్ చరిత్రలోనే ఒక కీలక సంఘటనన్నారు. ఆనాడు తనకు మద్దతుగా కేటీపీఎస్ బంద్ విషయంలో అన్ని యూనియన్స్ మద్దతు ఇవ్వడం ఎన్నటికీ మరువ లేని విషయమన్నారు. కార్మికుల కోసం ఆనాడు కానీ ఈనాడు కానీ వెనుకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ లో కెసిఆర్ ను వనమా కలుస్తున్నారని, కేటీపీఎస్ నిర్మాణ కార్మికుల సమస్యను ఆయనకు వివరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కిలారి నాగేశ్వరరావు, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు పూసల





విశ్వనాథం, డిష్ నాయుడు, మల్లెల రవి చందర్, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, భూక్య చందు నాయక్, సమ్మయ్య గౌడ్, బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ కంచర్ల రామారావు, బేతంశెట్టి విజయ్, తెలంగాణ కేటీపీఎస్ సురేష్, మాజీ ఎంపీటీసీ గురవయ్య, పునుగుల ఉదయ్, కుంపటి శివ, వెంకట్ నారాయణ, కాపు సంఘం ప్రెసిడెంట్ రంగయ్య, పత్తిపాటి శ్రీను, బొల్లేరిగూడెం కోదండరావు, డాక్టర్ మధు, తెలంగాణ నగర్ గిరి, జక్కుల వెంకటేశ్వర్లు, తెలంగాణ రవి, మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, నవభారత్ ఆనంద్ లతో పాటు నిర్మాణ కార్మికుల ఆర్గనైజర్స్, వాంగులోత్ హరి రామ్, బి మురలీకృష్ణ, భూక్య లక్ష్మణ్ నాయక్, ఏ చంటి, బద్రు, జమున, కేటీపీఎస్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 5 :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు . శనివారం బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందర్భంగా ఖమ్మం రోడ్డు లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ రాజకీయ జీవితంలో బడుగు బలహీన వర్గాల ఎదుగుదల కోసం నిరంతరం కృషిచేశారని వారు అభివర్ణించారు. ఇలాంటి మహనీయులని ఈనాటి పాలకులు దృష్టిలో పెట్టుకొని దేశ పౌరులపట్ల సమ భావనతో పరిపాలన సాగించాలన్నారు. కేంద్ర మంత్రిగా వివిధ శాఖలు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. దళిత వర్గాల నుంచి వచ్చిన బాబు జగ్జీవన్ రామ్ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల సమాన హక్కులకోసం నిరంతరం పోరాడి స్వాతంత్ర్య సమరయోధుడిగా అనేక సేవలను అందించారని వారు స్లాగించారు. ప్రస్తుత పాలకులు దేశంలో కుల, మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం, నాణ్యమైన విద్య, వైద్యం కోసం కేంద్ర నిధులు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**భద్రాచలం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అనేక అసమానతలను ఎదిరించి, పీడిత ప్రజల పక్షాన నిలిచి అతి చిన్న వయసులోనే చట్ట సభకి ఎన్నికై, ఎక్కువ కాలం పార్లమెంటు సభ్యునిగా, అలాగే ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా అనేక పదవిలలో కొనసాగిన రికార్డు సృష్టించి, అలాగే ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీని ఎదిరించి నిలిచి ఆమెతోనే శభాష్ అనిపించుకున్న ధీరశాలి, తూర్పు పాకిస్తాన్ గా పిలువ బడే బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్తాన్తో యుద్ధం చేసి గెలిచిన భారత రక్షణశాఖకు ఆయనే మంత్రి కావటం విశేషం, చివరిగా భారతదేశ ఉపప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సేవలు దేశానికి అందించిన భరతమాత ముద్దుబిడ్డ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అనటంలో ఎటువంటి సందేహం లేదు అలాంటి మహానుభావుని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సున్నం రమేష్, కోశాధికారి పేరాల నాగరాజు, సీనియర్ అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ, పరిశీల శ్రీనివాస్, మాదాస్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రామాలయ భజన మందిరంలో నవమి కళ్యాణ మహోత్సవం





**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణంలోని శ్రీరామాలయ భజన మందిరంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ఆలయ మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం దేవస్థానం తర్వాత భద్రాచలాన్ని మరిపించే విధముగా కన్నులు పండుగగా జరిగే శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవమునకు శ్రీ రామాలయ భజన మందిరంలో సీతారామ సేవాదళ్ మహిళలతో శ్రీరామ నామ జపం చేసుకుంటూ కళ్యాణ తలంబ్రాలు కలిపే కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం సీతారామ స్వామి వారి కళ్యాణాన్ని పురస్కరించుకొని దేవాలయం రంగురంగుల దీపాలంకరణ నిర్వహించడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం7:00 గంటలకు మూల విరాట్ కు సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం 12:00 గంటలకు సీతారామ కళ్యాణ స్వామి వారి కళ్యాణ మహోత్సవ నకు వచ్చే పది, పదిహేను వేల మంది శ్రీరామ భక్తులచే జై శ్రీరామ్ అనే నినాదంతో కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. కళ్యాణానికి వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు, మంచినీరు , అన్న ప్రసాదం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాట్లను చేశామన్నారు. తలంబ్రాలు కలిపే కార్యక్రమంలో ఆలయ వేద పండితులు వంశీకృష్ణమాచార్యులు, మరియు సీతారామ సేవాదళ్ సభ్యులు, చలవాది రాజ్యలక్ష్మి, తాటికొండ సరోజ, బచ్చు విజయ, స్వప్న, భారతి, హరీష, నాగ శ్రీలత, దుర్గ, సౌజన్య, మాధవి, అన్నపూర్ణ, హారిక, పద్మ ఇందిరా తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసి మ్యూజియంలో

# ఆ బొమ్మలను తక్షణమే తొలగించండి



**గుండాల ఏప్రిల్ 5 నవభూమి:** శనివారం రోజు గుండాల మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండలం ప్రధాన కార్యదర్శి గోగ్గేల సుధాకర్ ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూణెం రమణబాబు పాల్గొని మాట్లాడుతూ,

ఆదివాసి సంస్కృతికి, సాంప్రదాయాలకు విరుద్ధంగా ట్రైబల్ మ్యూజియం భద్రాచలంలో ఏర్పాటు చేసిన లంబాడిల బొమ్మలను తక్షణమే తొలగించాలి లేదంటే ముట్టడి తప్పదని, భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను, ఆదివాసీల ఔన్నత్యాన్ని గత,ప్రస్తుత ఆచార వ్యవహారాలను బాహ్య ప్రపంచానికి మరియు భవిష్యత్ తరాలకు తెలియపరిచే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత పి.ఓ.ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ట్రైబల్ మ్యూజియం చాలా హర్షించదగ్గ విషయం కానీ గుజరాత్, మహారాష్ట్ర,రాజస్థాన్ నుంచి వలస వచ్చిన లంబాడాల సంస్కృతి సాంప్రదాయాలను తెచ్చి మా ఆదివాసి మ్యూజియంలో పెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. లంబాడీల సంస్కృతి పైన మీకు(తెలంగాణ ప్రభుత్వం కి) అంత మక్కువ/ఇష్టం ఉంటే మైదాన ప్రాంతంలో వారి కొరకు(లంబాడా ల) కొంత ప్రాంతాన్ని కేటాయించి, మాజీ ముఖ్యమంత్రి వలే ఏ విధంగానైతే హైదరాబాదులో బంజారా భవన్,ఆదివాసి భవన్ అని విడివిడిగా భవన్ నిర్మించి కేటాయించినారో, అదేవిధంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్న మీరు కూడా వారికి వేరే భవనమ్ నిర్మించి ఇవ్వండి. అంతే తప్ప మా మ్యూజియంలో లంబాడీల సంస్కృతిని పెట్టడం వల్ల మా సంస్కృతి సంప్రదా యాలు నాశనమయ్యే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో ఎటువంటి సంబంధం లేనటువంటి మైదాన ప్రాంతాలలో ఉన్న లంబాడీలను మా మ్యూజియంలో ప్రతిక్షేపించడం చాలా బాధాకరం. లంబాడీలు ఎస్టీలు కాదని పార్లమెంట్లో ఎస్టీలుగా వారిని గుర్తించినట్లు ఎటువంటి ఆధారాలు కానీ,ఎటువంటి అమెండ్మెంట్ జరగలేదని, వీరిని(లంబాడీలు) కేవలం ఓటు బ్యాంకు కోసం, చదువుల కొరకు మాత్రమే ఎస్టీలుగా తీసుకొచ్చారని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 2011లో నాటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు హైదరాబాదు నందు లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ద్వారా సవాల్ చేసి ఉన్నాము. కానీ, నేటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లంబాడీలను ఎస్టీలుగా గుర్తించినట్టు కౌంటర్ పిటిషన్ నేటికీ దాఖలు చేయలేదు. అంటే దీని అర్థం లంబాడీలు ఎస్టీలు గా గుర్తింపు ఉన్నట్టు ప్రభుత్వం దగ్గర ఎటువంటి ఆధారాలు లేవని, అటువంటప్పుడు మా సంస్కృతి సాంప్రదాయాలను కించపరిచే విధంగా మా ఆచార వ్యవహారాలను తుంగలో తొక్కే విధంగా వేరొక సంస్కృతిని తీసుకువచ్చి మా మ్యూజియంలో పెట్టడం ఎంతవరకు కరెక్ట్. దీనిని ఆదివాసి సంక్షేమ పరిషత్ ముక్తకంఠంతో ఖండిస్తుంది. లంబాడీల విగ్రహాలను తక్షణమే తొలగించనట్లయితే కచ్చితంగా సీఎం గారి ప్రోగ్రాం ని అడ్డుకుంటామని హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటీడీఏ పిఓ చొరవ తీసుకొని లంబాడి విగ్రహాలను ఆదివాసి మ్యూజియం నుంచి తొలగించి మా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి మా ప్రాంతంలో ఒక గొప్ప అధికారిగా ఆదివాసీల గుండెల్లో ముద్రించుకుంటామని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల కమిటీ సభ్యులు జబ్బ సుదర్శన్, జబ్బ ప్రశాంత్, పూనేం చరణ్, ఎల్పు పవన్, పూనేం రాంబాబు, చింటూ, పూనేం రామనాథం, పూనేం రామారావు, పూనేం రాజేందర్, పాల్గొన్నారు

# గొప్ప సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

### ■ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 5:** మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ సేవలు మరువలేనివని డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా షేక్ మక్బూల్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దళిత, బహుజన వర్గాల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. దేశ అభివృద్ధికి చేసిన సేవ మరువలేనిదని, నిస్వార్థ సేవా భావం, ప్రజలకు చేసిన అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలు గుర్తుండి పోతాయన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన రాజకీయ చతురుడని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అభినందనీయం అన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని నిర్మించేందుకు పాటుబడిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వాన్ని, సమగ్ర అభివృద్ధిని స్థాపించేందుకు కృషి చేయాలన్నారు. దేశ సుస్థిర అభివృద్ధికి, సామాజిక న్యాయ సాధనకు ఆయన చూపిన మార్గంలో నడవడం మన కర్తవ్యం అని పేర్కొన్నారు.

## జగ్జీవన్ సేవలు మరువరానివి, ఇల్లెందు బార్ అసోసియేషన్



**ఇల్లెందు టౌన్ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** భారతీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను శనివారం ఇల్లందు కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు, దళిత బాంధవుడు, సమతావాది, సంఘసంస్కర్త, కులహిత సమాజం కోసం పాటుపడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దంతాల ఆనంద్, పెద్దూరి నర్సయ్య, రవి నాయక్, మామిడి జయప్రకాష్, కల్వల సుధాకర్, మారి మురళి తదితరులు న్యాయవాదులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## అసిస్టెంట్ ఇంజినీర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా



**పాల్వంచ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** ఇందిరమ్మ ఇండ్ల తనిఖీలు నిర్వహించేదుకు గాను ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా నియమిస్తున్న అసిస్టెంట్ ఇంజినీర్ ఉద్యోగాలకు అర్హులైన నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ డిగ్రీ అర్హత కలిగి 18 నుండి 44 సంవత్సరాల వయస్సు లోపు కలిగి ఉన్నవారు ఈ ఉధ్యోగాలకు అర్హులు అని పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ ఉద్యోగాల్లో మెరిట్ సాధించిన వారికి నెలకు 33,800/- రూపాయలు వేతనం చెల్లించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 11వ తేదీలోపు తమ వివరాలను https://forms.gle/SxGUdm3S2WS2zGfZ9 online లో నమోదు చేసుకోవాలి అని కోరారు. %+శీశీస్త్రశ్రీవ% ఫారం మరియు ఇతర వివరాలకు 8520860785 అనే నంబరుకు సంప్రదించాలని కోరారు

## ఏజీ బిఎస్సి చేసిన వారికీ పదోన్నతుల్లో ప్రాధాన్యత

**కొత్తగూడెం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** గ్రాడ్యుయేట్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ తెలంగాణ అసోసియేషన్ తరపున వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శనివారం న కలిసి వ్యవసాయ విస్తరణ అధికారుల ప్రమోషన్లలో ఏజీ బి ఎస్సి చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఎవరు ముందు ఏజీ బి ఎస్సి పూర్తి చేశారో వాళ్లకు మాత్రమే ప్రమోషన్లు అదే ఆర్డర్లో ఇస్తామన్నారు. ఉన్నటువంటి ఖాళీలను కూడా త్వరలోనే ప్రమోషన్లతో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో గౌరవ అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రెసిడెంట్ యాదగిరి, ఎర్ర రాజు రమేష్, వెంకటేష్, భోగ్యం కార్తీక్, ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యాయ అధ్యక్షురాలు (పిఆర్టియుటిజి )శిరీష కలిశారు



## కన్నుల పండుగగా భద్రాద్రి సీతారాముల ఎదుర్కోలు ఉత్సవం









**భద్రాచలం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** శ్రీరామనవమికి భద్రాద్రి రామయ్య దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో జరుగుతున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టాల్లో ఒకటైన ఎదుర్కోలు మహోత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన రాముల వారికి సుగుణాల రాశి సీతమ్మకు జరిగే కల్యాణ మహోత్సవానికి ఒక రోజు ముందు జరిగే ఎదుర్కోలు వేడుక ఆద్యంతం వైభవోపేతంగా జరిగింది. ఋత్వికులు వేద మంత్రోచ్చారణలు, వేద పండితుల ప్రతి సంభాషణల మధ్య వీనుల విందుగా ఈ పండువ సాగింది. ఆలయ పరిసరాల్లో భక్తుల జయజయధ్వానాలు, శ్రీరామ నామస్మరణలతో ఎదుర్కోలు మహోత్సవం వైభవోపేతంగా కొనసాగింది. ఉత్తర ద్వార దర్శనం ఎదురెదురుగా శ్రీ రాములవారు, సీతమ్మ తల్లి ఆశీనులు కాగా వేదపండితులు, అర్చకులు పోటాపోటీగా వారిని కీర్తించారు. వధూవరుల వంశ కీర్తి ప్రతిష్ఠల్ని వేదపండితులు వివరించారు. చూడచక్కని వాడు ప్రపంచానికి ఆనందం పంచేవాడు రామచంద్రుడని రామయ్య తరఫు పురోహితులు కీర్తించగా సుగుణాల రాశి సీతమ్మ వల్లే రామయ్యకు కీర్తి ప్రతిష్ఠలంటూ సీతమ్మ తల్లి తరుపున అర్చకులు అమ్మ వారిని కీర్తించారు. వేద మంత్రోచ్చారణలు, వేద పండితుల సంభాషణల మధ్య ఈ ఎదుర్కోలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వధూ వరుల వంశాల విశిష్ఠతను వివరిస్తూ సీతారాముల ఔన్నత్యాన్ని అందరికీ చాటి చెప్పారు. సీతారాముల గుణగణాలను కొనియాడారు. చల్లని సీతమ్మకు చక్కని రామయ్య చక్కని జోడి అని వేద పండితులు సంభాషించారు. వారి జంట కనుల పంట అని సీతారాముల వారిని కొనియాడారు.

## ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే నా లక్ష్యం

■ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 5 నవభూమి:** అశ్వారావుపేట మండలం కోయరంగాపురం గ్రామంలో ఐటీడీఏ ద్వారా స్పెషల్ డెవలప్ మెంట్ నిధులు పది లక్షలతో నిర్మించిన బ్రిడ్జ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం నారాయణపురం ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన 10 సీసీ రోడ్లకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తూ అధిక నిధులు కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఈ ఐదేళ్లలో అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం విశేషంగా కృషి చేయడం జరుగుతుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని రాబోయే రోజుల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్, ఏఈ అక్షిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల స్పెషల్ అధికారి ప్రదీప్ కుమార్, పంచాయతీరాజ్ మండలాధికారి సోయం ప్రసాద్, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, చిన్నంశెట్టి సత్యనారాయణ, మిండా హరి, వేల్పుల సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపు లక్ష్మణ కుమార్, జల్లి అర్జున్, ధర్మల వెంకటేష్, చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థాన చైర్మన్ నరాల శ్రీనివాసరావు, ఆకుల శ్రీను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు





# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**జూలూరుపాడు,ఏప్రిల్ 05 (నవభూమి ప్రతినిధి)-** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర సమర యోధులు,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,వేల్పుల నరసింహారావు, దొండపాటి వాసు, కొలిపాక వెంకటేశ్వరరావు, పోతురాజు నాగరాజు,మోదుగు రామకృష్ణ, రామిశెట్టి నాగేశ్వరరావు, ముత్తినేని గోపి, పాతర్లపాటి సతీష్,గోసు రామకృష్ణ, సుందర్ రావు, మిరియాల కిరణ్ కుమార్, వెంకటప్పయ్య, మాదుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కాలు అందించిన ఎమ్మెల్యే ఆదినారాయణ



**దమ్మపేట ఏప్రిల్ 5 నవభూమి:** దమ్మపేట మండలం చిన్నగొల్లగూడెం గ్రామంలో జోనుబోయిన మల్లయ్య రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు కోల్పోయి నడవలేని స్థితిలో ఉన్న విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి తీసుకురావడంతో జర్మన్ టెక్నాలజీ తో నడవడానికి అనుకూలంగా ఉండే కృత్రిమ కాలు ఏర్పాటు చేసి శనివారం వారికి స్వయంగా ధరింపజేశారు. అనంతరం అదే గ్రామంలో గుండె సంబందిత వ్యాధితో మరణించిన తాళ్ల వెంకటస్వామి దశదిన కర్మలో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో వనమా

**కొత్తగూడెం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో శనివారం బిఆర్ఎస్ రజోత్సవ మహాసభకు సంబంధించి జరిగిన సన్నాహ సమావేశంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కెసిఆర్ ని కలిసి బొకే ఇచ్చి వనమా శాలువాతో సత్కరించారు.



# మహెూన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన కొత్వాల





**పాల్వంచ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** పేద, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం, వారి బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన మహెూన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సామజిక సమానత్వం కోసం, దేశ స్వతంత్రం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అన్నారు. కుల రహిత సమాజం కోసం పాటు బడిన నిజమైన దేశ నాయకులు జగ్జీవన్ రామ్ అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు దండోరా శ్రీను, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి సోమయ్య, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు, జమ్ముల సీతారాం రెడ్డి, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, దేవి లాల్, భట్టు మురళి, కందుకూరి రాము, చాంద్ పాషా, కాపా శ్రీను, ఉండేటి శాంతివర్ధన్, బాషా, డిష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# బహుజన పక్షపాతి బాబు జగ్జీవన్ రామ్, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి

**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 5 :** అంటరానితనం కులవివక్షతకు వ్యతిరేకంగా రాజ్యాధికారం ద్వారానే ఇటువంటి మూఢాచారాలను నిర్మూలించవచ్చునని బహుజనులకు న్యాయం చేయడానికి బాబు జగ్జీవన్ రామ్ ప్రయత్నం చేశారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ నుంచి కార్యదక్షుడిగా మన్ననలు పొందారని కాంగ్రెస్ అగ్రసేని నాయకుల్లో ఒకరుగా,భారత స్వాతంత్ర ఉద్యమంలోనూ,నవభారత నిర్మాణం లోనూముఖ్యపాత్రపోషించారని అన్నారు. దేశస్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్త,భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితంస్ఫూర్తిదాయకమని దళిత సమాజాభివృద్ధికోసం ఆయనచేసిన సేవలు గొప్పవని కొనియాడారు.దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం లో ఉపప్రధాని పదవితో పాటు పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధి కిపునాదులువేసారని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం,వారి హక్కుల సాధన కోసం



నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా,కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ కార్మిక లోక పక్షపాతి అని కీర్తించారు.తండ్రి బాటలోనేవారి కుమార్తె మీరా కుమార్ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అధిష్టించారని,భారత దేశ రాష్ట్రపతిగా సేవలు అందించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అను మోలు వెంకట కృష్ణారావు,శీలం శ్రీనివాస్ రెడ్డి,పంబి సాంబశివరావు,రాజీవ్ గాంధీ, బాబురావు,షేక్ ఇస్మాయిల్,పసుపులేటి వెంకట నారాయణ,దేవరకొండ శీను, కిషోర్ బాబు,కంచర్ల వెంకట నరసయ్య, పాండురంగారావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,డైరెక్టర్ లు,క్లస్టర్ ఇంచార్జిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ హెూదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళు లర్పించారు.

# సారపాక గ్రామంలో సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటిలో విందు భోజనంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపాడు ఏప్రిల్ 5 నవభూమి:** సన్న బియ్యం లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విందు చేయనున్న నేపథ్యంలో బోరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిసర ప్రాంతాలను సమీక్షించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులైన బోరం శ్రీనివాస్ గృహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేసి వారి కుటుంబ సభ్యులతో విందు చేయనున్న నేపథ్యంలో శనివారం సారపాక బోరం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఇంటి పరిసర ప్రాంతాలను సమీక్షించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవానికి విచ్చేయుచును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల



రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసి అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం అమలుపరిచిన నేపథ్యంలో

## సిపిఐ కార్యకర్త చింతల నాగేశ్వరరావు మృతి

**- నివాళులర్పించిన భాగం హేమంతరావు, దండి సురేష్, సిపిఐ శ్రేణులు**






**ఖమ్మంరూరల్, నవభూమి, ఏప్రిల్ 5:** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోగల వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త చింతల నాగేశ్వరరావు(45) శనివారం అకాల మరణం చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. ఇంటికి తీసుకువచ్చిన మృతదేహాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, నర్సిరెడ్డి, శాబాదు పెద్ద సైదిరెడ్డి, వెంపటి రాము, యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, షేక్ అక్రమ్ (చోటు ), రెబ్బగొండ్ల గోపి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు సిద్ధమైన బుర్హాన్‌పురం భక్తాంజనేయ స్వామి దేవాలయం



**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 5:** శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని బురాన్ పురం భక్తాంజనేయ స్వామి దేవాలయం ముస్తాబయింది. ఆదివారం శ్రీరామనవమి సందర్భముగా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఉదయం 10 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6 గంటలకి స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచేందుకు పల్లకిని సిద్ధం చేశారు. శ్రీ సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణాన్ని పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షములు పొందాలని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్, కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ కోరుతున్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

- **దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం**
- **కలెక్టర్ జితేష్ వి. పాటిల్**






**కొత్తగూడెం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదా యకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. శనివారం ఐడిఓసిలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పేదరి కంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. జాతీయోద్య మంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతం త్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్న తికి ఎంతగానో పాటుపడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమాదేవి, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, కాకెల్లి సైమన్ కమిటీ కన్వీనర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## త్రివేణి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు






**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 5:** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు పాఠశాల యాజమాన్యం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించినట్లు త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. సాయంత్రం సూర్య తేజ ప్రైమ్ హోటల్ లో జరిగిన ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవరావు గారు మరియు 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ప్రముఖ ప్రొఫెసర్ ఎస్ ఆర్ ఎండ్ బి జి ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి సర్వేశ్వరరావు హాజరయ్యారు ముఖ్యఅతిథి మాట్లాడుతూ చిన్నపిల్లల మనసు ఎంతో సున్నితమైందని ఆ మనసును కష్టపెట్టకుండా మానసిక ఒత్తిడికి దూరంగా ఆడుతూ పాడుతూ నేర్చుకునే లాగా ఒత్తిడి లేని విద్యను అందించాలని సూచించారు అంతేకాకుండా తల్లిదండ్రులు తమ విలువైన నాణ్యమైన సమయాన్ని పిల్లల కోసం కేటాయించాలని మానవ సంబంధాలు నైతిక విలువలు చిన్నప్పటి నుంచే బోధించాలని ఈ బాధ్యత ఉపాధ్యాయుల పైన తల్లిదండ్రుల పైన ఎంతో ఉందని సూచించారు కేజీ విద్యను పూర్తి చేయడానికి సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇండ్ల మధ్యలో మురుగునీటి కాలువ నిర్మాణం ఆపాలి

- **3 కాలనీల వాసుల తీర్మానం**






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 5:** ఇండ్ల మధ్యలో నుండి భారీ మురుగునీటి కాలువ నిర్మాణం పనులను తక్షణమే నిలిపివేయాలని మూడు కాలనీల వాసులు విజ్ఞప్తి చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఎఫ్.సి.ఐ. కాలనీ, టిఎన్ నగర్, విడియా కాలనీ వాసులు శనివారం మీడియా ముందు తమ భయాందోళనలను వ్యక్తం చేశారు. ఇండ్ల మధ్యలో నుండి మురుగునీటి కాలువ నిర్మాణం చేపట్టిన ఎస్.ఎన్.డి.పి. ప్రాజెక్ట్ వద్ద కాలనీవాసులు అందరు కలిసి తక్షణమే పనులు ఆపాలని కోరారు. ఈ సందర్భంగా విడియా కాలనీ అధ్యక్షుడు కె.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గురునాథ్ చెరువు నుండి వస్తున్న నాలా పనులు ఆపకుండా గతంలో ఉన్న నాలానే పెద్దగా చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనంగా మరో వైపు నుండి భారీ కాలువ నిర్మాణం అవసరం లేదని మూడు కాలనీల అసోసియేషన్ సభ్యులు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో విడియా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డితో పాటు ఎఫ్సీఐ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుప్రజ, సెక్రెటరీ ఉమా కిషన్, ,కాలనీవాసులు, పాల్గొన్నారు

## స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, రాజమల్లును ఘనంగా సన్మానించిన, రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కు చెందిన న్యాయవాది మెండు రాజమల్లు కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నియామకం అయిన సందర్భంగా రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి కొత్తగూడెం కార్యాలయంలో శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూగర్ సెక్రెటరీ షరీఫ్,ప్రముఖ సీనియర్ న్యాయవాది రజాక్, వ్యాపారవేత్త కాశి, అన్వర్, జమాల్, షమీం, కైసర్ పాల్గొన్నారు

## 9 ఏళ్లుగా రాములోరి కళ్యాణానికి తలంబ్రాలు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 5:** రామభక్తిని అందరికీ దరి చేర్చాలనే ఆశయంతో తొమ్మిదేళ్లుగా ఆధ్యాత్మిక సూక్ష్మ కళాకారిణి చలువాది మల్లి విష్ణు వందన బియ్యపు గింజలపై శ్రీరామ నామాలను లిఖిస్తున్నారు. నీ తలంపే మాకయ్య.. అంటూ సాగుతున్న ఆధ్యాత్మిక దినచర్యలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష ఎంక్లేవ్ కాలనీకి చెందిన వందన ఏటా చేపట్టే రాములోరి కళ్యాణం కొరకు శ్రీరామ దివ్య నామాన్ని బియ్యపు గింజలపై లిఖించి తలంబ్రాల రూపంలో అందజేస్తున్నారు. ఏప్రిల్ 6వ తేదీన జరగనున్న సీతారాముల కళ్యాణం కొరకు ఒక లక్ష 75 వేల బిఎఫ్ గింజలపై శ్రీరామ నామాలను లిఖించి తలంబ్రాలను సిద్ధం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించనున్న 60 ఆలయాలకు రామభక్తుల చేతుల మీదుగా తలంబ్రాలు అందజేశారు. ఇప్పటి వరకు శ్రీరామ నామాల లిఖింపు సంఖ్య 10 లక్షల 50 వేలకు చేరుకుంటుందని చెప్పారు. 2016సంవత్సరంలో ప్రారంభమైన రాములోరి పవిత్ర తలంబ్రాల సేవను నిరాఘాటంగా కొనసాగిస్తున్నారు. 2017 సంవత్సరంలో ఒంటిమిట్ట కోదండ రాముని దేవస్థానానికి 1,11,111 తలంబ్రాలు అందించారు. 2020లో తిరుపతి జిల్లాలోని (ఉమ్మడి నెల్లూరు జిల్లా) సూళ్లూరుపేట శ్రీ బాలాంజనేయ దేవస్థానానికి 1,01,116 శ్రీరామ నామాలు, 2021లో హైదరాబాద్ కొండాపూర్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి 1,10,000 116 తలంబ్రాలను స్వామివారి కల్యాణానికి అందజేశారు 2023లో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి 1,01,116 శ్రీరామ నామాలు, 2020లో అయోధ్య రామ మందిరం భూమి పూజకు 50,116 శ్రీరామ నామాలను బియ్యపు గింజలపై లిఖించి అందజేశారు. "భగవంతుడిని ప్రార్థించండి.. అది కుటుంబానికి రక్ష.." అని చెప్పడమే నా ప్రధాన ఉద్దేశం అని, రాముల వారి ఆరాధనకు సూక్ష్మ కళను జోడించానని చలువాది మల్లి విష్ణు వందన వివరించారు

# కొత్తగూడంలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం

- ముఖ్యమంత్రి ఆమోదం
- మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్‌గా అప్ గ్రేడ్
- అభివృద్ధి దిశగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
- ఫలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ
- దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ
- జాతీయస్థాయిలో భద్రాద్రి కొత్తగూడానికి ఖ్యాతి
- సీఎం రేవంత్‌కు తుమ్మల ధన్యవాదాలు



**కొత్తగూడెం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శ్రమ ఫలించింది. అన్ని సహజ వనరులు మెరుగైన అవకాశాలు ఉన్న మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ విశ్వ విద్యాలయంగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రి తుమ్మల పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు అందచేసిన విషయం తెలిసిందే. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించి యూనివర్సిటీని మంజూరు చేస్తూ ప్రకటన జారీ చేశారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో అంతర్జాతీయ ఖ్యాతి లభించనుంది. దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ని కొత్తగూడం జిల్లాలో మంజూరు చేయడం ఉమ్మడి జిల్లాకు లభించిన గొప్ప గౌరవంగా చెప్పవచ్చు.

**300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం:**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకోనుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాదిమందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుంది. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడం ద్వారా వేలాదిమంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయి. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది.

**ఫలించిన మంత్రి తుమ్మల కృషి:**

అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రదాతగా, విజన్ కలిగిన నేతగా మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చాలని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రాలు లేఖలు అందించి తన పంతం నెగ్గించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా, దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తన అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని ప్రతి అంశాన్ని ప్రతి పనిలో సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**భద్రాద్రికి మహర్దశ...యువతకు ఉద్యోగం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా మార్చి మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే అరుదైన అవకాశం లభించనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నలుమూలల నుంచి విద్యార్థులకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు లభించాయి.

**ప్రత్యేక వనరులు... దేశ స్థాయిలో ఖ్యాతి:**

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇక్కడ బొగ్గుతోపాటు అన్ని ఖనిజాలు ( సహజ వనరుల) ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఉన్నాయి. నేషనల్ హైవే కి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నావా లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి,ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు. అన్ని అవకాశాలు ఉన్న దృష్ట్యా ఇక్కడ ఎర్త్ సైన్సెస్ విద్యాలయం ఏర్పాటుకు అనుకూల అంశాలుగా ప్రభుత్వం గుర్తించింది.

# సీతా రామస్వామి వారి కళ్యాణానికి ముస్తాబైన శ్రీ రామాలయ భజన మందిరం

**పాల్వంచ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం తర్వాత భద్రాచలాన్ని మరిపించే విధముగా కన్నులు పండుగగా జరిగే శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవమునకు శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణాన్ని సీతారామ సేవాదళ్ మహిళలందరితో శ్రీరామ నామ జపం చేసుకుంటూ కళ్యాణ తలంబ్రాలు కలిపే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రజనీకుమారి, మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఆదివారం సీతారామ స్వామి వారి కళ్యాణాన్ని పురస్కరించుకొని దేవాలయాన్ని రంగురంగుల దీపాలంకరణ చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటల కు మూలవిరాట్లకు సీతారామ కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, తదుపరి 12 గంటలకు సీతారామ కళ్యాణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. పాల్గొనే పది, పదిహేను వేల మంది శ్రీరామ భక్తుల సమక్షములో, జైశ్రీరామ్ అనే నివాదంతో కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. వచ్చిన భక్తులందరికీ కూడా తీర్థప్రసాదాలు, మంచినీరు , అన్న ప్రసాదం వాటికి ఏ లోటు లేకుండా భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని రకాలుగా ఏర్పాటు చేశామన్నారు. తలంబ్రాలు కలిపే కార్యక్రమంలో ఆలయ వేద పండితులు వంశీకృష్ణమాచార్యులు, సీతారామ సేవాదళ్ సభ్యులు, చలవాది రాజ్యలక్ష్మి, తాటికొండ సరోజ, బచ్చు విజయ, స్వప్న, భారతి, హరీష, నాగ శ్రీలత, దుర్గ, సౌజన్య, మాధవి, అన్నపూర్ణ, హారిక, పద్మ, ఇందిరాలు పాల్గొన్నారు





# కేసీఆర్‌ను కలిసిన బిఆర్ఎస్వి అధ్యక్షులు బత్తుల మధుచంద్






**పాల్వంచ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ ను కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్వి అధ్యక్షులు బత్తుల మధుచంద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూర్తి గా ఎంబ్రాయిడరీ వర్క్ తో తయారు చేసిన కెసిఆర్ చిత్రపటాన్ని వనమాతో కలిసి కెసిఆర్ కు బహుకరించారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ సీఎం కేసీఆర్ కు, మధుచంద్ ను పరిచయం చేసిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ ఏప్రిల్ 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

# శేరిలింగంపల్లి ప్రజలకు ‘శ్రీరామ నవమి’ శుభాకాంక్షలు

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 5:** శ్రీరామ నవమి పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు అందరూ సుఖ శాంతులతో గడపాలని ఆకాంక్షించారు. వివాహ పద్ధతి ఎలా జరగాలో శ్రీరామ నవమి, సీతారామ కళ్యాణం నేర్పి చూపించిన అవతారమే శ్రీరామ అవతారము అని పేర్కొన్నారు. రామచంద్ర మూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చుగానీ రామనామ వైభవము మాత్రము అలాగే నిలిచిపోయిందని అన్నారు. వశిష్ఠుడు ఇచ్చిన రామనామము అన్న అక్షరము అష్టాక్షరీ మహా మంత్రములోని ప్రధానమైన బీజాక్షరము.. మకారము పంచాక్షరీ మహా మంత్రములో ఉన్న ప్రధానమైన బీజాక్షరము.. రామ అన్నప్పుడు అగ్ని బీజము, అమృత బీజము అనుసంధానము కలుగుతుందన్నారు. రామ నామమును చదువుతుంటే “రా” అని ఉచ్ఛరించడం వలన అగ్నిచేత పాపములు కాలిపోతాయి “మ” అన్నప్పుడు నోరు మూయబడి మళ్ళీ పాపములు లోపలకు వెళ్ళే అవకాశము ఉండదు. శ్రీరామ అన్నా రామ అన్నా నామమునకు అంత శక్తి ఉన్నదని, ఎంత కాలము రామనామము చెప్పబడుతుందో రామాయణము ఎంత కాలము చదవబడుతుందో ఎంతకాలము రామచంద్ర మూర్తిని మనము అనువర్తిస్తామో రాముడిని ఆదర్శముగా తీసుకుని బతుకుతామో అంతకాలము శ్రీరామ రాజ్యము విలసిల్లుతుందని, లోకము సుభిక్షముగా ఉంటుందని అన్నారు. రామచంద్రమూర్తి జీవితమును చెప్పుకుంటే చాలు అందరికీ రామ భక్తి కలుగుగాక.. స్వామి మన చేత రామనామము పలికించుగాక.. రాముని యొక్క బలము పెరుగుగాక.. అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు

# వైభవంగా ఏడోరోజు శ్రీదేవి వసంత నవరాత్రులు





**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో శనివారం శ్రీ అమ్మవారి వసంత నవరాత్రోత్సవముల భాగంగా ఏడవ రోజు పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం 5:00 గంటలకు సుప్రభాత సేన ప్రాత: కాలార్చన, శ్రీ చక్రార్చన, సూర్య నమస్కారములు, మూలమంత్ర, అనుస్థానం, చండీ సప్తసతీ పారాయణం, హెూమములు,జవనములతో పాటు ప్రత్యేకంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఆకు పూజ, నవగ్రహ పూజ, పాశుపతి మృత్యుంజయ హెూమం మధ్యాహ్నం 2:30 గంటల నుండి మల్లెపూలతో లక్ష కుసుమార్చిన, లలితా సహస్ర నామములు,నిర్వహించారు. రాత్రి 7:30 గంటలకు నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు దేవస్థాన అర్చకులు, రుత్వికులు, సిబ్బంది పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.

**పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా**

శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి)లో శనివారం ఉదయం తెలంగాణ





హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి పూజల అనంతరం వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం తో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదంను అందజేశారు.

# స్వామివారి ఆలయంలో ఘనంగా శ్రీ పుష్పయాగ పూజలు





**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రిల్ 5 :** శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ పద్మావతి అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేషముగా శ్రీ పుష్పయాగం పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి 11 రకముల పూలతో ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు వేదమంత్రోచ్చారణతో పుష్పయాగం నిర్వహించారు. ఉదయం ప్రాతకాల అర్చనలు,అనుష్టములు, ప్రత్యేక పూజలు, నవగ్రహహెూమము నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములను స్వీకరించినారు. శనివారం కావడంతో ఆలయంలో భక్తుల రద్దీ అధికముగా ఉన్నది. స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ జరిపారు. శుక్రవారం జరిగిన స్వామివారి కల్యాణానికి,తెప్పోత్సవానికి సహక రించిన తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతులకు,పోలీస్ సిబ్బందికి, వెంకటేశ్వర సేవాసమితి సభ్యులకు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. నేడు ఆదివారం శ్రీ వకుళా మాత స్టేడియంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామివారి దివ్య కళ్యాణమనకు దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు శ్రీమతి కె విజయ కుమారి,ప్రధాన అర్చకులుఉప్పల శ్రీనివాస్,ఉప ప్రధాన అర్చకులు మురళి మోహన్ శర్మ,అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు

# నాగరికతకు చిహ్నం సీసీ కెమెరాల ఏర్పాటు

## ■ రాచకొండ కమిషనర్ జి సుధీర్ బాబు

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 05:** ఏప్రిల్ రాచకొండ పోలీస్ కమిషనరేట్, ఆధ్వర్యంలో 860 సీసీ కెమెరాల ఏర్పాటు జరిగింది, జి సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ ఎల్బీనగర్ జోన్ పరిధిలోని, కాలనీలలో, సీసీ కెమెరాల ఏర్పాటు కు సహకరించి, ఏర్పాటుచేసిన కాలనీ, నాయకులకు కార్యకర్తలకు, ప్రజలకు ముందుగా అభినందనలు, తెలియజేస్తున్నాను, ఒక్క సీసీ కెమెరా, 100 మందితో, సమానం,, యాక్సిడెంట్, చోరీలు, అనేక రకాల, విషయాలను సీసీ కెమెరా ద్వారా పసికట్టే చక్కటి అవకాశం మనకు దక్కుతుంది, కాబట్టి ఏర్పాటు చేసుకోవాలి ఫోక్స్ చట్టం గురించి వారి పైన విధించిన కేసుల గురించి కూడా వివరించాడు, నగర బహిష్కరణ, కార్యక్రమం, రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఇద్దరు వ్యక్తులపై ప్రయోగించడం జరిగినది అని



తెలియజేశారు. నేరస్తులకు 41 మందికి జైలు శిక్ష విధించాము, ఫోక్సో 9 కేసులు విధించాము అని తెలియజేశారు, సీసీ కెమెరాలు ఏర్పాటు మన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా జరిగింది అని గుర్తు చేశారు.

## ఘనంగా జికె పేట హైస్కూల్ 1981-82, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం










**మహబూబాబాద్ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** పూర్వ ఖమ్మం జిల్లా, ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని గంధంపల్లి - కొత్తపేట (జికె పేట) హైస్కూల్ లో 1981-82 లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఆనాడు మంచి క్రమ శిక్షణతో మంచి విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు యలమంచిలి నాగేశ్వరరావు, ఎం రామనర్సయ్య, ఎన్ వి సుబ్బారావు, ప్రసాద్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రస్తుత హైస్కూల్ అవసరాల నిమిత్తం రెండు ఇనుప బీరువా లను అందజేసి ఆనాటి పూర్వ విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. పాతిక సంవత్సరాల క్రితం విద్యను అభ్యసించి నేడు కలుసుకున్న వారంతా ఆనాటి బాల్య స్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఆనాటి పూర్వ విద్యార్థులు తుమ్మలపల్లి నాగేశ్వరరావు, గోళ్ళ సుధాకర్, మక్బూల్ షరీఫ్, ఏ శ్రీనివాసరావు, కల్తి అనంతరాములు, వై యుగంధర్, ఉపేందర్ రెడ్డి, డి.వాణి, రావూరి జయశ్రీ, ఎస్. జాన్సీ, ఎస్. పద్మ, వి. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తిప్పనపల్లిలో రోడ్డు ప్రమాదం

■ ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**కొత్తగూడెం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** చంద్రుగొండ మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్ర గాయాలు పాలయ్యారు. గ్రామస్తులు, పోలీస్ కథనం ప్రకారం వివరాలీలా ఉన్నాయి సుజాతనగర్ రోడ్డు నుంచి బుల్లెట్ వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు జాతీయ రహదారిని క్రాస్ చేస్తుండగా సత్తుపల్లి నుంచి ఆనంద్ ఖని వైపు వస్తున్న బొగుటిప్పరు బలంగా ఢీకొట్టింది. దీంతో బుల్లెట్ వెనక్కి కూర్చున్న దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామానికి చెందిన ధారబోయిన హరిబాబు (29) ఘటనా స్థలంలో మృతిచెందగా వాహనం నడుపుతున్న ఏలూరుకు చెందిన శెట్టిపల్లి నరసింహారావుకు తీవ్ర గాయాలయ్యాయి దీంతో వెంటనే గ్రామస్తులు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రించారు.కుటుంబ సభ్యులను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పాపయ్య తెలిపారు.









# పోలేపల్లిని మరో 'లగచర్ల' కానివ్వొద్దు

■ పోలేపల్లి దళిత, బీసీ రైతులకు న్యాయం చేయాలి

■ మాదినేని రమేష్, బొంతు రాంబాబు

**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 5:** పోలేపల్లి గ్రామాన్ని మరో లగచర్లగా కాకుండా చూడాలని, బాధిత దళిత, బిసి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రైతు సంఘం, సిఐటియు ప్రతినిధి బృందం పోలేపల్లి, గోళ్ళపాడు గ్రామాలలో భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించింది. ప్రతినిధి బృందం పోలేపల్లిలో పొలాలు సందర్శించారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నాగార్జునసాగర్ కాల్వ కింద మిగిలిన భూములలో గత 50 సంవత్సరాల కాలం నుండి పోలేపల్లి, గోళ్ళపాడు గ్రామాలకు సంబంధించిన దళితులు, బీసీలు చిన్న సన్నకారు రైతులు ఆనాడు ఎన్ఎస్పీ కాలవకు మట్టి కొరకు భూములు ఇచ్చారని, తర్వాత ఆ భూములను ఆనాటి యజమానులుగా ఉన్నటువంటి వారు పోలేపల్లి, గోళ్ళపాడు గ్రామానికి సంబంధించిన వారికి విక్రయించారని తెలిపారు. సుమారు 150 మందికి పైగా రైతులు 275 ఎకరాలలో వ్యవసాయం సాగు చేసుకుంటున్నారని, అట్టి భూములను కరకట్ట క్రింద వివిధ గ్రామాలలో భూములు కోల్పోయిన రైతులకు ఇవ్వాలని చెప్పి ఇప్పటికే భూమి మీద ఉన్నటువంటి రైతులను అక్కడ నుండి పంపి వేయాలని కుట్ర జరుగుతున్నదని, అందులో భాగంగానే గత నెల రోజుల నుండి సర్వే నిర్వహించి హద్దులు ఫైనల్ చేశారని, త్వరలో బాధిత రైతులందరినీ భూమి మీద నుండి పంపించి వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అట్లాంటి ప్రయత్నాలను నిలుపుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గ కొడంగల్ లో లగచర్లలో జరిగినటువంటి ఘటన మరువక ముందే పోలేపల్లి దళిత బీసీ రైతులను



అధికారులు ప్రేరేపిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ చర్యను విరమించుకోవాలని లేని పక్షంలో మండలంలోని రైతులు, వివిధ ప్రజా సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి, రెవెన్యూ అధికారులకు హెచ్చరిక చేశారు. ఎక్కడో భూములు నష్టపోయిన రైతులకు పోలేపల్లి, గోళ్ళపాడు రైతులు సేద్యం చేసుకుంటున్న భూమిని ఇవ్వాలనుకోవడం చాలా దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూమి మీద ఉన్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న 275 ఎకరాల పంట పొలాలను తిరిగి పరిశీలించాలని వారు డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, పోలేపల్లి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి దండగల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్ది వెంకటరెడ్డి, గీత కార్మిక సంఘం సొసైటీ చైర్మన్ కొండం కరుణాకర్, రైతులు గూడా రాంబ్రహ్మం గౌడ్, మాజీ సర్పంచ్ అక్కినపల్లి వెంకన్న, నాగరాజు, నాగేశ్వరరావు, వెంకన్న, దండగ నాగేశ్వరరావు, రాములు, కనకయ్య, లక్ష్మణ్, కృష్ణ, కోటయ్య, రాంబాబు, వెంకన్న, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, చామకూరి, రత్నం తదితరులు పాల్గొన్నారు

